RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 సోమవారం 23 సెప్టెంబర్2024

Digital Edition

## 25న వరద బాధితులకు పరిహారం



**మన సాక్షి గొంతుక డెస్క్**

వరద బాధితులకు పరిహారం చెల్లింపుపై సీఎం చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 25న పరిహారం పంపిణీ చేయాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. గ్రౌండ్ ఫ్లోర్ మునిగిన వారికి రూ.25వేలు, మొదటి, ఆపై అంతస్తు వారికి రూ. 10వేలు అకౌంట్లలో జమ చేయనున్నారు. పలు కారణాల వల్ల నష్టపోయిన వారికి కూడా బుధవారం రోజునే అకౌంట్లలో డబ్బులు జమ చేయాలని సీఎం సూచించారు. భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన ప్రజలకు పరిహారం అందజేతపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయా శాఖల అధికారులతో ఎన్యుమరేషన్ ప్రక్రియ, పరిహారం చెల్లింపుపై రివ్యూ చేశారు. ఇప్పటికే ఎన్యుమరేషన్ ప్రక్రియ పూర్తి అధికారులు సీఎంకు తెలిపారు. 25వ తేదీన బాధితులకు పరిహారంచెల్లించాలని ముఖ్యమంత్రి నిర్ణయించారు. విజయవాడలో వరదకు మునిగిన ఇళ్లలో గ్రౌండ్ ఫ్లోర్ వారికి రూ.25 వేలు, మొదటి, ఆపై అంతస్తు వారికి రూ.10 వేల చొప్పున నష్ట పరిహారం అందిస్తామని సీఎంతెలిపారు.

## కర్ణాటక మిల్క్ ఫెడరేషన్

### అధికారులు కీలక నిర్ణయం




**మన సాక్షి గొంతుక డెస్క్**

తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీపై దేశవ్యాప్తంగా ప్రకంపనలు రేగుతున్న వేళ.. తిరుమలకు పంపే నందిని ఆవు నెయ్యి విషయంలో.. కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ట్యాంకర్లకు జీపీఎస్, ఎలక్ట్రిక్ లాకింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఎలక్ట్రిక్ లాకింగ్ సిస్టమ్ వల్ల మార్గమధ్యలో ఎవరూ ట్యాంకర్ను తెరవలేరని, టీటీడీ అధికారులు ఓటీపీ ఎంటర్ చేస్తేనే తెరుచుకుంటుండ చెప్పారు. నెల రోజుల క్రితమే టీటీడీకి నెయ్యి సరఫరా పునరుద్ధరించామని కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ తెలిపింది.కాగా, తిరుపతి లడ్డూకు 20 ఏళ్లుగా స్వచ్ఛమైన నందిని నెయ్యి వాడేవారు. కానీ, 2023లో గత పాలకులు ధరల సమస్యను కారణంగా చూపుతూ నందిని నెయ్యి సప్లై ఆపేశారు. తాజా వివాదంతో తిరుమలకు స్వచ్ఛమైన నందిని నెయ్యిని మాత్రమే వాడాలని ఏపీలోని కూటమి సర్కార్ నిర్ణయించింది.

## డీజేను శాశ్వతంగా బ్యాన్ చేయాలి..



### అసదుద్దీన్ ఓవైసీ సంచలన కామెంట్స్

**మన సాక్షి గొంతుక డెస్క్**

మజ్లిస్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సంచలన వ్యాఖ్యలు చేశారు. డీజే డాన్సులతో యువత చెడిపోతున్నారని, తద్వారా ప్రజల్లో దీని వల్ల ఎలాంటి మంచి సందేశం వెళ్లడం లేదని అన్నారు. అందుకే మతపరమైన ర్యాలీల్లో డీజేలపై నిషేధం విధించాలని తెలంగాణ ప్రభుత్వానికి ఒవైసీ విజ్ఞప్తి చేశారు. డీజే సంస్కృతితో ఆధ్యాత్మిక వాతావరణం కలుషితం అవుతోందని అనడంతో పాటు మిలాద్ ఉన్ నబీ వేడుకల్లో భాగంగా చార్మినార్ వద్ద డీజే బాక్స్ పేలడంపై స్పందించారు. ఇది ఏ మాత్రం సమాజానికి పనికి వచ్చే చర్య కాదన్నారు. డీజే కావాలి అని కోరుకునే వాళ్లకు క్లబ్బులు, పబ్బులు లాంటివి సిద్ధంగా ఉంటాయని, అంతేకాని ఇలా నడిరోడ్డు మీద డీజే అంటూ పెట్టి ఇతరులకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తించడం సరికాదంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.మిలాద్ ఉన్ నబీ వేడుకల సమయంలో చార్మినార్ వద్ద డీజే బాక్స్ పేలిపోయి పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన స్థానిక అధికారులు ఆ మంటలను ఆర్పే ప్రయత్నం చేశారు. డీజే పేరుతో కొంతమంది చేసే వికృత చేష్టలు, విన్యాసాలతో ఇలాంటి పరిస్థితులు తలెత్తుతున్నాయి.

మరోవైపు, నిజామాబాద్ జిల్లా మాక్లూర్ మండలంలో ఉరడీ మధు అనే యువకుడు డీజే శబ్దానికి గుండెపోటు వచ్చి మృతి చెందాడు. ఈ క్రమంలో ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ తెలంగాణలో డీజేను శాశ్వతంగా బ్యాన్ చేయాలని తెలిపారు. డీజే పేరుతో యువత హద్దులు మీరి ప్రవర్తిస్తోందని..ప్రభుత్వాన్ని కోరారు.

## ఆధారాలు ఉంటే పేపర్ పట్టుకుని రావాలి





**మన సాక్షి గొంతుక డెస్క్**

ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలకంగా ఉన్న ప్రభాకర్ రావును అమెరికా నుంచి రావద్దని కేటీఆర్, హరీష్ రావు అమెరికాకు పోయి చెప్పి వచ్చారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆరోపించారు. ప్రభాకర్ రావు వస్తే వీరు జైలుకు పోతారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ దుకాణం బంద్ అవడంతో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి పైన ఆరోపణలు చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లుగా ఎమ్మెల్సీకల్వకుంట్ల కవిత ఏం చేసిందో బయటపెడతామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మాజీ మం కేటీఆర్ చిన్న పిల్లోడు కాదని... ఆయన ఆలోచించి మాట్లాడాలని హితవు పలికారు. కేటీఆర్ దగ్గర ఆధారాలు ఉంటే పేపర్ పట్టుకుని రావాలని మంత్రి కోమటిరెడ్డి సవాల్ విసిరారు. ఆదివారం గాంధీభవన్లో మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ, కేటీఆర్ కుటుంబంపై సంచలన ఆరోపణలు చేశారు. ప్రతిపక్ష నాయకుడు హోదా తనకు వద్దని కేసీఆర్ అంటున్నారు. అది హరీశ్రావుకు పోతుందేమో అని కేటీఆర్ బయపడుతున్నారు. కేటీఆర్ దోపిడీ వల్లే బీఆర్ఎస్ ఓడిపోయిందని ఆరోపించారు. తమ ప్రభుత్వం రాకముందే టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. ఎన్నికల కోడ్ ఉన్నప్పుడు టెండర్లు పిలిచారని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.సత్యం రామలింగరాజు కొడుకు కేటీఆర్ రైట్ హ్యాండ్ అని విమర్శలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేటీఆర్ నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రోజురోజుకూ బీఆర్ఎస్ పార్టీ ప్రభావా కోల్పోతోందన్నారు. ఆ పార్టీకి ప్రతిపక్ష నాయకుడు ఎవరో కూడా తెలియదని చెప్పారు. ఎమ్మెల్యేలు, మున్సిపల్ చైర్మన్లు పార్టీ వదిలిపెట్టి పోతుండటంతో దిక్కుతోచని స్థితిలో కేటీఆర్ మాట్లాడుతున్నారని చెప్పారు. కేటీఆర్ పదేళ్లు మున్సిపల్ శాఖ మంత్రిగా పని చేసి రూ. 7 లక్షల కోట్లు అప్పులు చేసి అందులో రూ. 2 లక్షల కోట్లు ఆయన కుటుంబం దోచుకుందని మంత్రి కోమటిరెడ్డి విమర్శలు చేశారు.రూ. 8888 వేల కోట్లు ఎక్కడ నుంచి వచ్చాయో కేటీఆర్ లెక్కలు చెప్పాలని అడిగారు. కాళేశ్వరం స్కామ్ చేశారు, మేడిగడ్డ కూలిపోయింది ఎప్పుడు ఎవరు జైలుకు పోతారో తెలియదని విమర్శించారు

## తిరుమల గోవిందుడికి కళంకం



**మన సాక్షి గొంతుక డెస్క్**

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైఎస్సార్సీపీనాయకురాలు లక్ష్మీపార్వతి ఆగ్రహం వ్యక్తం చేశారు. తన స్వార్థ రాజకీయాల కోసం చంద్రబాబు ఎంత నీచానికైనా వెనుకాడడు అంటూ తీవ్ర విమర్శలు చేశారు.లక్ష్మీపార్వతి ఆదివారం మీడియాతో మాట్లాడుతూ..'చంద్రబాబు ఇవాళ దేవుడితో ఆటలాడుతున్నాడు. లడ్డూ తయారీలో ఎలాంటి కల్తీ నెయ్యి వాడలేదు. ఇది వందల ఏళ్లుగా అనవాయితీగా వస్తోంది. చంద్రబాబు హయాంలో నెయ్యిలో కల్తీ జరిగితే వైఎస్ జగన్పై నింద వేస్తున్నారు. చంద్రబాబు వల్ల తిరుమల గోవిందుడికి కళంకం వచ్చింది. స్వార్థ రాజకీయాల కోసం చంద్రబాబు ఎంత నీచానికి అయిన వెనుకాడడు. చంద్రబాబుకు నిలువెల్లా విషమే ఉంటుంది' అంటూ విమర్శించారు.

## గిన్నిస్ రికార్డ్స్ లో చిరుకు చోటు..

**మన సాక్షి గొంతుక డెస్క్**



భారత అత్యున్నత పురస్కారాలను ఎన్నో అందుకున్న మెగాస్టార్ చిరంజీవి ఇప్పుడు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ చేరారు. ఈ శుభవార్తతో ఆయన అభిమానులు శుభాకాంక్షలు చెబుతున్నారు. తెలుగు సినిమా చరిత్రలో ఎన్నో తిరుగులేని రికార్డ్స్ కొల్లగొట్టిన చిరు ఎందరినో తన అభిమానులుగా మార్చుకున్నారు. ఇప్పటికే భారత ప్రభుత్వం నుంచి పద్మభూషణ్, పద్మ విభూషణ్ అవార్డులతో పాటు డాక్టరేట్ను కూడా ఆయన అందుకున్నారు.ప్రపంచవ్యాప్తంగా గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ గురించి తెలియని వారుండరు. చాలామంది ఈ గిన్నిస్ బుక్లో చోటు సంపాదించడం కోసం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. కానీ, కొందరికి నిరాశే మిగులుతుంది. అయితే, టాలీవుడ్ మెగాస్టారు ఆ గౌరవం వెతుక్కుంటూ వచ్చింది. దీంతో ఆయన అభిమానులు అందరూ దటీజ్ చిరంజీవి అంటూ మెసేజ్లు పెడుతున్నారు.

చిరంజీవి సుమారు 46 ఏళ్లుగా సినీ ఇండస్ట్రీలో మెగాస్టార్గా తిరుగులేని జైత్రయాత్ర కొనసాగిస్తున్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

## ప్రతి జర్నలిస్ట్ కి టీ జే యూ అండగా ఉంటుంది




తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా ఆత్మకూరు టౌన్ సెప్టెంబర్ ఆదివారం 22ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక ఎం ఎన్ ఆర్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా స్థాయి సమావేశానికి టీ జే యూ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా హాజరయ్యారు. ఈ సమావేశం ఆత్మకూరు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు అధ్యక్షత జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆత్మకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సమావేశం నిర్వహిస్తున్న సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలోని ప్రతి జర్నలిస్ట్ కి టీ జే యూ అండగా ఉంటుందని అన్నారు . జిల్లాలో జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న ఏకైక యూనియన్ టీ జే యూ అని రాష్ట్ర అధ్యక్షులు కప్పర ప్రసాద రావు సారధ్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఆయా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల సాధనకు కృషి చేస్తున్నారని అన్నారు. జిల్లాలోని జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ గృహ పథకంలో ఇల్లు కట్టించి ఇవ్వాలని, జర్నలిస్టులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని ,జర్నలిస్ట్ లకు గౌరవ వేతనం కూడా ఇవ్వాలని,జర్నలిస్టుల కుటుంబాలకు కార్పొరేట్ ఉచిత వైద్య సదుపాయాలు అందించాలని కోరారు. 50 సంవత్సరాలు పైబడిన ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు రూ.15 వేల పింఛన్ సౌకర్యం కల్పించాలని కోరారు. సమావేశం అనంతరం తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీ జే యూ జిల్లా కార్యదర్శి గుర్రాల నాగరాజు , టీ జే యూ జిల్లా మహిళా విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ రెడ్డి , టీ జే యూ మండల గౌరవ అధ్యక్షులు నోముల రవీందర్ రెడ్డి , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు షేక్ అజీజ్ , టీ జే యూ మండల అధికార ప్రతినిధి పొన్నగాని సతీష్ గౌడ్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే యూ మహిళా విభాగం మండల కన్వీనర్ దంతూరి సుమలత గౌడ్ , టీ జే యూ మండల కోశాధికారి కట్టెకోల రమేష్ , టీ జే యూ మండల సహాయ కార్యదర్శి పానుగంటి బాల గంగాధర్ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు గుర్రం సురేష్ , వస్తుపుల నరేష్ , నోముల మల్లేష్ గౌడ్ , నోముల క్రాంతి గౌడ్ , టీ జే యూ గుండాల మండల అధ్యక్షులు సురారపు నరేష్ , టీ జే యూ మండల ఉపాధ్యక్షులు పొన్నగాని యాదగిరి , టీ జే యూ మండల కార్యదర్శి సూదగాని హరికృష్ణ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు చిలుకూరి మోహన్ , సూరిగళ్ల రమేష్ , టీ జే యూ అడ్డగుడూర్ మండల అధ్యక్షులు చింత సుధాకర్ , టీ జే యూ మండల ప్రధాన కార్యదర్శి కాటుకురి వేణు , టీ జే యూ తుర్కపల్లి మండల అధ్యక్షులు షేక్ బురాన్ , టీ జే యూ మండల కార్యవర్గ సభ్యులు పిడుగు బాబు , టీ జే యూ మోట కొండూరు మండల ఉపాధ్యక్షులు అక్బర్ , టీ జే యూ మోత్కుర్ మండల కమిటీ సభ్యులు చింతల నర్సయ్య , జక్కుల పరుష రాములు , తదితరులు పాల్గొన్నారు .

# విద్యాశాఖలో విష వృక్షాలు" శీర్షిక పై ఖండన.

## బుర్ర రమేష్,రాష్ట్ర కార్యదర్శి పియస్ ప్రధానోపాధ్యాయుల సంఘం.
## మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



జనగామ జిల్లా బచ్చన్నపేటనిన్నటి రోజున ఒక దినపత్రికలో విద్యాశాఖలో విషవృక్షాలు అనే శీర్షిక పేరుతో ప్రచురితమైన వార్తను తీవ్రంగా ఖండిస్తున్నట్లు పిఎస్ ప్రధానోపాధ్యాయుల రాష్ట్ర కార్యదర్శి బుర్ర రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు ,నీతి నిజాయితీకి మారుపేరుగా నిలిచిన జిల్లా విద్యాధికారిపై అవాస్తవాలు రాస్తూ అక్రమాలకు తావిస్తున్నట్లు నిందించడాన్ని రాష్ట్ర ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సంఘం తీవ్రంగా గర్హిస్తుందని అన్నారు, నిరంతరం జిల్లాలోని పాఠశాలలను పర్యవేక్షిస్తూ, సామరస్య పూర్వకంగా తగు సూచనలు, సలహాలను ఉపాధ్యాయులకు అందిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు శాయశక్తుల కృషి చేస్తున్న డిఇఓని అప్రతిష్ట పాలు చేయడాన్ని జిల్లా ఉపాధ్యాయ లోకం జీర్ణించుకోలేక పోతుందని అన్నారు, వ్యవస్థ అన్నప్పుడు ప్రతి వ్యవస్థలో ఆయాచితంగా కొన్ని అవాంచిత సంఘటనలు చోటు చేసుకోవడం మామూలే అయినా, ఇలాంటి సమస్యలు తలెత్తిన తక్షణమే ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ,పరిశీలిస్తూ,నివేదకల ఆధారంగా తమ పరిధిలోని సమస్యల పరిష్కారానికి జనగామ జిల్లా విద్యాశాఖ ముందున్నది అనడంలో అతిశయోక్తి లేదు. పాఠశాల విద్యార్థుల ఏకరూప దుస్తుల విషయంలో 2023-24 విద్యా సంవత్సరం అవకతవకలు జరిగినట్లు, అందుకు బాధ్యుడైన ఎంఈఓపై నివేదికలచ్చిన రీజినల్ జాయింట్ డైరెక్టర్ గానీ,లేదా స్టేట్ విద్యాశాఖ డైరెక్టర్ కానీ సదరు ఎంఈఓ పై చర్యలు తీసుకోవాల్సి ఉండగా డిఇఓ పై తప్పుడు ప్రచారం చేయడం అవగాహన రాహిత్యమే అవుతుంది తప్పా మరొకటి కాదు. అలాగే తరిగొప్పుల మండలం నుండి డిప్యూటేషన్ ఆన్ ఫారెన్ సర్వీసెస్ లో భాగంగా జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయునికి ఆర్డర్స్ సర్వ్ చేసే అధికారం తిరిగి రిపాట్రియేషన్ చేసే అధికారం గానీ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ మాత్రమే ఉంటుంది. దీన్ని రాద్ధాంతం చేస్తూ డిఇఓ తప్పు చేసినట్లు వక్ర రాతలు రాయడం ద్వారా మనల్ని మనమే అప్రతిష్ట పాలు చేసుకోవడం తప్ప మరొకటి కాదని రమేష్ పేర్కొన్నారు. ఇక సివిల్ కేసుల విషయానికొచ్చినప్పుడు సీసీ కెమెరాల విధ్వంసానికి సంబంధించిన ఉపాధ్యాయునిపై పోలీసు కేసు జరిగి, తీర్పు న్యాయస్థానం పరిధిలో ఉన్నప్పుడు జిల్లా విద్యా శాఖాధికారిని అభాసుపాలు చేయడం ఎంతవరకు సమంజసం ? ఒకసారి ఆలోచించుకోవాలి. అలాగే కుటుంబ తగాదాలతో సివిల్ కేసు నమోదైన ఉద్యోగికి రూల్స్ ప్రకారం ప్రమోషన్ లో పదోన్నతి పొందడానికి అనర్హుడు. నిబంధనలు పాటించడం కూడా మీ దృష్టిలో ఒక నేరమే అయితే మీరు కోరుకున్న విధంగా నిబంధనలు ఉల్లంఘించి తస్మదీయులకు ఒక రకంగా అస్మదీయులకు మరో రకంగా డిఇఓ వ్యవహరించాల్సి ఉందన్న మీ ద్వంద్వ వైఖరిని స్పష్టం చేశారు,ఇలాంటి వక్ర రాతలు తప్పుడు కూతల వల్ల ఒరిగేదేమీ లేదని స్పష్టం చేశారు. గత విద్యా సంవత్సరం పదవ తరగతి ఉత్తీర్ణతలో రాష్ట్రంలో 4వ, స్థానంలో నిలిపి, రేపు నవంబర్ 19న జరగబోయే నేషనల్ అచీవ్మెంట్ సర్వే ఎన్ఏఎస్ లో జాతీయస్థాయిలో కాంపిటీషన్ ఇయ్యాలని దృఢ సంకల్పముతో జిల్లా కలెక్టర్ డైరెక్షన్లో ప్రణాళికలు రూపొందించి ఉత్తమ ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులను మేల్కొలిపి,సమాయత్తం చేస్తున్న జిల్లా విద్యా శాఖాధికారి పై అసత్య ప్రచారాలు చేయడాన్ని ఉపాధ్యాయులు అసహనం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఇటీవల మనం సాధించిన ఫలితాల నివేదికలే జనగామ జిల్లా విద్యాశాఖ మరియు ఉపాధ్యాయుల పనితీరుకు నిదర్శనమని బుర్ర రమేష్ తెలిపారు.

## తాటిపల్లి రెడ్డి సంఘం అధ్యక్షుడిగా

# తూకుంట్ల నరసింహ రెడ్డి

### మన సాక్షి గొంతుక,/మల్యాల ప్రతినిధి



మల్యాల మండలం తాటిపల్లి గ్రామ ఆదర్శ రైతు రెడ్డి సంఘం అధ్యక్షుడిగా తుకుంట్ల నరసింహారెడ్డి ఎన్నికయ్యారు. గతంలో పాలకవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులు ఈసారి ఎన్నికలకు మద్దతు ఇవ్వడంతో రెడ్డి సంఘం అధ్యక్ష ఎన్నికలు గ్రామంలో ఉత్కంఠ రేపాయి. అధ్యక్ష బరిలో ముగ్గురు ఉండగా ఇరువురి అభ్యర్థుల కంటే 20 ఓట్ల ఆధిక్యంతో తుకుంట్ల నరసింహారెడ్డి అధ్యక్షుడిగా ఎన్నిక అయ్యారు. ఉపాధ్యక్షుడిగా తుకుంట్ల లింగారెడ్డి, క్యాషియర్ గా దొంగ లక్ష్మారెడ్డి, కార్యదర్శిగా సూర జనార్ధన్ రెడ్డి, పాలకవర్గ సభ్యులుగా నర్ర తిరుపతిరెడ్డి, అట్ల నగేష్ (రాజు),సూర రాజేందర్ ,సూర సాయి ,రెడ్డి రాజేందర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరికి కాంగ్రెస్ పార్టీ మల్యాల మండల అధ్యక్షుడు దొంగ ఆనందరెడ్డి అభినందనలు తెలిపారు.

## అన్ని రకాల వ్యాధులకు ప్రత్యేకమైన వైద్యులచే ఒకే చోట

# కార్పొరేట్ స్థాయిలో వైద్యం






### ఖమ్మం లో త్వరలో ప్రారంభం హాస్పిటల్ సద్వినియోగం చేసుకోండి గుర్రం సత్యనారాయణ మన సాక్షి గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

మన గుర్రం సత్యనారాయణ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మన గుర్రం సత్యనారాయణ ప్రస్తుత కాలంలో ప్రజలకు ఎప్పుడూ లేని సీజనల్ వ్యాధులు వ్యాపించి సామాన్య బీద ప్రజలు సరైన వైద్యం లేక చాలామంది చనిపోతున్నారు ఇది గమనించి చలించి పోయిన సత్యమన్న ఎలాగైనా సామాన్య ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించాలని నిశ్చయించుకుని ఖమ్మం పట్టణంలో మార్వెల్ హాస్పిటల్ పాత తేజస్వి హాస్పిటల్ ( డాక్టర్ గంగరాజు పాత హాస్పటల్ ) వైరా రోడ్ నందు అన్ని రకాలైన వ్యాధులకు ప్రత్యేకమైన వైద్యులచే అతి త్వరలోనే సామాన్య ప్రజల సైతం కార్పొరేటర్ స్థాయి వైద్యం అతి తక్కువ ఖర్చుతో అందించాలని మరియు చిన్నపిల్లల గురించి చాలా స్పెషలిస్ట్ అయిన డాక్టర్ను నియమించారని అతి త్వరలోనే సేవలు ప్రారంభిస్తారని తెలియజేయడమైనది

## శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా

# "విద్యార్థులకు బహుమతులు అందజేత"

### వ్యాసరచన పోటీలలో జిల్లా మొదటి, రెండవ ర్యాంకులు సాధించిన ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాల విద్యార్థులు

వరంగల్, సెప్టెంబర్ 22 (మన సాక్షి గొంతుక):



శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి ప్రజ్ఞా వికాస్ ఆధ్వర్యంలో ఆగస్టు రెండవ తేదీన జరిగిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలలో హాసన్ పర్తి మండలంలోని ఎల్లాపూర్ శివారులో ఉన్న ఆర్బిట్ ఈ టెక్నో పాఠశాలలో పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థి ఎం వినీల్ రెడ్డి జిల్లా స్థాయి మొదటి ర్యాంకు, ఎం స్నేహారెడ్డి జిల్లాస్థాయి రెండవ ర్యాంకు సాధించి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కరస్పాండెంట్ చిట్టి రెడ్డి భగవాన్ రెడ్డి తెలిపారు. జిల్లా స్థాయిలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశ్రమం (శ్రీ రామానుజ చార్య స్వామి విగ్రహం) ముచ్చింతల్ లో జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి చేతులమీదుగా జిల్లా మొదటి ర్యాంకు సాధించిన ఎం వినీల్ రెడ్డి 6000 రూపాయలు నగదు బహుమతి, రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థిని వీ స్నేహ రెడ్డి 3000 నగదు బహుమతి అందుకొని, వారి దీవెనలు తీసుకున్నారు. జిల్లా స్థాయిలో ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ చిట్టి రెడ్డి హారికా రెడ్డి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన

# మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



**మన సాక్షి గొంతుక గుర్రంపూడు మండలం:**

గుర్రంపూడు కు చెందిన తేలు కుంట్ల జగన్ కొప్పోలు గ్రామానికి చెందిన ఐతగోని రామచంద్రం ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ ఆదివారం వారి కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమలోని భాగంగా మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు సింగం ప్రవీణ్, మేకల వెంకట్ రెడ్డి, వేముల యాదయ్య తదితరులు మండల నాయకులు పాల్గొన్నారు

# ఈ నెల 24 న హజ్రత్ సయ్యద్ యాకుబ్

# షావలి దర్గా ఉర్సు ఉత్సవాలు



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

హైదరాబాద్ రోడ్డు హెచ్.పి పెట్రోల్ బంక్ ఎదురుగా ఉన్నటువంటి హజ్రత్ సయ్యద్ యాకుబ్ షావలి రహమతుల్లా అలై చిల్ల ముబారక్ దర్గా వద్ద ఈ నెల 24 న (మంగళవారం) ఉర్సు ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు దర్గా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రకటించారు. ఉదయం 10 గంటలకు హౌసింగ్ బోర్డ్ కాలనీ మహబూబ్ రిటైర్ వారి ఇంటి దగ్గర నుండి సందల్ ఊరేగింపు మొదలై 12 గంటలకు దర్గా వద్దకు చేరుకొని ఫాతిహా అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారనిముఖ్య అతిథులుగా జనగామ శాసనసభ్యులు గౌరవనీయులు పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొంటున్నారని భక్తులు అధిక సంఖ్యలో దర్గాను సందర్శించి ఇట్టి ఉత్సవాలలో పాల్గొనవలసిందిగా దర్గా ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. ఈ సమావేశంలో మహమ్మద్ యాకుబ్ పాషా,ఇస్మాయిల్,సలీం, ఇక్బాల్,జాంగిర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# నంచర్లగురుకుల మ్యూజిక్ టీచర్

# కు ఉత్తమ పురస్కారం



**టీచర్ శ్యామలను అభినందించిన నంచర్ల గురుకుల పాఠశాల సొసైటీ అధికారులు,ఉపాధ్యాయ బృందం మన సాక్షి గొంతుక న్యూస్ గండీడ్ సెప్టెంబర్ 22**

ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న నంచర్ల గురుకుల పాఠశాలమ్యూజిక్ టీచర్ శ్యామల విద్యార్థులకు అందిస్తున్న సేవలకుఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్నారు. కవి కాళోజి, భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ,తెలంగాణ సాహిత్య దిగ్గజం ఆచార్య పాకాల యశోదరెడ్డి జన్మదిన మాసం పురస్కరించుకొని ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో తెలంగాణ మహిళా సాహితి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రధానోత్సవం 2024 కార్యక్రమంలో భాగంగా మహమ్మదాబాద్ మండల పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ నంచర్ల గురుకుల పాఠశాల మ్యూజిక్ టీచర్ శ్యామల సేవల గుర్తించిఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్యులు కసిరెడ్డి వెంకట్ రెడ్డి, ప్రముఖ రచయిత డాక్టర్ రాయారావు, సూర్య ప్రకాష్ రావు, ప్రముఖ కవయిత్రి వీణారెడ్డి,ఉమ్మడి మహబూబ్ జిల్లా పూర్వ విద్యాశాఖ అధికారి విజయకుమార్, పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ వంగీపూరం శ్రీనాథ్, మహిళ సాహిత్య సాంస్కృతిక సంస్థ సమన్వయకర్త వనజా చేతుల మీదుగా అందుకున్నారు. సాంఘిక సంక్షేమ గురుకుల సోసైటి అధికారులు,నంచర్ల గురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం మ్యూజిక్ టీచర్ను అభినందించారు. ఉత్తమ పురస్కారం రావడం తనపై మరింత బాధ్యత మరింతపెరిగిందని తోటి టీచర్లతో పాటు అందరి కృషితో విద్యార్థులకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తానని టీచర్ శ్యామల తెలిపారు.

# గాంధీ విగ్రహం వద్ద నల్ల

# బ్యాడ్జీలతో ఆర్యవైశ్యుల నిరసన

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును మార్పు చేస్తూ రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపినందుకు నిరసనగా పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ తొలి అధ్యక్షులు మహంకాళి హరిశ్చంద్ర గుప్త పాల్గొని మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు మద్రాసు రాష్ట్రంలో తెలుగువారికి జరుగుతున్న అవమానాలు భరించలేక తెలుగు వారికోసం ఒక రాష్ట్రం ఉండాలని ఉద్దేశంతో 58 రోజులు ఆమరణ దీక్ష చేసి ప్రాణాలర్పించి గొప్ప వ్యక్తి అని స్వాతంత్ర సమర సమరయోధుడని,ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో ఆయన సేవలు గుర్తించి తెలుగు విశ్వవిద్యాలయానికి అమరజీవి పొట్టి శ్రీరాములు నామకరణ చేస్తే ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని అమరజీవి పేరు మార్చడం సమంజసం కాదని ప్రతాపరెడ్డి పేరును వేరే ఇంకో కొత్త పథకానికి పెట్టాలని అంతేగాని ఉన్న పేరు మార్చి పెట్టడం సమంజసం కాదని ఇలా పెట్టడం ఆర్యవైశ్యులు కించపరచడం అవమాన పరచడమే అని వెంటనే క్యాబినెట్ ఆమోదాన్ని ఉప సవరించుకొని యధావిధిగా పేరును పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరుని ఉంచాలని లేనిపక్షంలో భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య,బిజ్జాల నవీన్,జైన రమేష్,లగిశెట్టి వీరలింగం,గొడిశాల శివరామకృష్ణ,గట్టు శీను,ఐత శ్రీనివాసులు,గందె వేణు,కందుకూరు శ్రీనివాస్,అల్లాడి మహేశ్వర్,బెల్దే శ్రీధర్,గౌరిశెట్టి బాలలింగం,ఎర్రం ప్రసాద్,కాసం విజయ్ కుమార్,నాళ్ల మధు,కందుకూరి కైలాస్,కొడితాల చంద్రమోహన్,బెల్దే అంజయ్య లగిశెట్టి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం జనగాం జిల్లా

# వర్కింగ్ ప్రెసిడెంట్ గా చిర్రా వీరస్వామి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



బీసీ సంక్షేమ సంఘం జనగాం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా లింగాల గణపురం మండలం కుందారం గ్రామానికి చెందిన చిర్రా వీరస్వామి నియమితులయ్యారు. అలాగే బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శిగా జనగాం మండలం శామీర్పేట గ్రామానికి చెందిన గుర్రాల సురేష్ నూ నియమిస్తూ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య(రాజ్యసభ సభ్యులు),బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ లు ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ లోని బీసీ భవన్ లో నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిర్రా వీరస్వామి కురుమ మాట్లాడుతూ బీసీల హక్కులు,రిజర్వేషన్ల అభివృద్ధి,రాజ్యాధికారం,కోసం నిరంతరం పోరాటాలు చేస్తానని , తెలియజేశారు. తన ఎన్నికకు సహకరించిన ఆర్.కృష్ణయ్య కి,ఎర్ర సత్యనారాయణ కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జనగాం జిల్లా కార్యదర్శి గుర్రాల సురేష్ ముదిరాజ్ మాట్లాడుతూ బీసీల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటాలు చేస్తానని తెలియజేశారు.

# త్రైత సిద్ధాంత భగవద్గీత

# జ్ఞాన ధర్మ ప్రచారం




**మన సాక్షి గొంతుక న్యూస్ /జనగామ రూరల్:**

శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామి వారి దివ్య ఆశీస్సులతో... ప్రబోధ సేవా సమితి హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఆదివారం నాడు మండలంలోని పసరమడ్ల గ్రామంలో భగవద్గీత జ్ఞాన ధర్మ ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగవద్గీత భక్తి యోగం పదవ శ్లోకం ప్రకారం శ్రీకృష్ణ భగవానుడు తెలియజేసినట్టు ఆయన ధర్మాలను ఇంటింటికీ పరిచయ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఇంటిలో ఆధ్యాత్మిక గ్రంథాలు ఉండాలని.. ప్రతి ఒక్కరూ భగవద్గీతలో తెలిపిన ప్రతి ధర్మాన్ని తమ జీవితాలలో నెలకొల్పాలని కోరారు. నేడు భగవద్గీత ధర్మాలను మరిచిపోవడం వలన మానవ జీవితం అధోగతి పాలవుతుందని ... మత ద్వేషాలు పెరుగుతున్నాయని అన్నారు. అలా కాకుండా భగవద్గీత ధర్మాలను ఆచరించి తమ జీవితాలను ధన్యం చేసుకోవాలని కోరారు. అందరూ పరమపదమైన శ్రీకృష్ణ పరమాత్ముని లో ఐక్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇందు జ్ఞాన వేదిక భువనగిరి,చేర్యాల, జనగామ,తొర్రూర్, కమిటీ సభ్యులు దేవేంద్ర,పంచాక్షరి,మధుకర్,ఉపేంద్,యాదగిరి,లక్ష్మీనారాయణ, శివరామకృష్ణ,అశోక్,సాయి రాజు, కోటి,రామకృష్ణ,లింగస్వామి, మహేంద్ర,లత,రమాదేవి, శ్రీజ,రాజేశ్వరి,కవిత,లావణ్య, సుకన్య,జయమ్మ,రాణి,భావన పాల్గొన్నారు.

# రఘుపతి రెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన గోపాల్‌రెడ్డి

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/గుర్రంపోడు..**

మండలంలోని మక్కా పల్లి గ్రామానికి చెందిన మేకల రఘుపతి రెడ్డి పుట్టినరోజు వేడుకలు కు బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు కేక్ కట్ చేసి శాలవా కప్పి శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమంలో పాశం వేణుగోపాల్ రెడ్డి రాజేష్ రెడ్డి శ్రీధర్ రెడ్డి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

